# తాపత్రయాలు

అరుమల్లి
విశ్వనాధరావు

గదిలో ఏకాంతంగా కూర్చున్నాను. డ్రాయరు పయిన దీపం వెల్గుతోంది; ఆ దీపం ప్రక్కని కాయితాలూ కలం సిరాబుడ్డీ నన్ను వెక్కిరిస్తున్నై. గది తలుపులు గడియవేశాను. రెండు పెదాలమధ్య సిగిరెట్ కాల్తోంది. అప్పట్ల నాహృదయం ఊహా వీధిని సంచరిస్తున్నాది. కథరాయందే భోజనానికి కూడ లేవరాదనే పట్టుదల; అప్పటికి మూడు కాయితాలు కరాబ్ చేసి చింపేశాను. అరపెట్టి సిగరెట్లు తగలడ్డాయి, కాని విషయం స్ఫురించలేదు. ఏ సమస్యని ఆధారంగా తీసుకోవాలి? ఎలా ప్రారంభించాలి? ఈసారి మనరచన బుట్టదాఖలా కాకూడదు.

చప్పున విషయ స్ఫురించింది, పెట్లోవున్న వొక్క సిగరెట్టూ అంటించి ప్రారంభించాను. నాలుగు పంక్తులు రాశాను. ఇంతలో తలుపుమీద టకటకలు.

'తలుపుతియ్యండి !'

'హుష్! ఇప్పుడుకాదుపో.'

కలం తక్కున ఆగింది. 'పనుంది. ఒక్కసారి ...ఇప్పుడే...' వెధవగొడవ, పట్టుమని పావుపేజీ అయినా రాయనిచ్చేదిలేదు. ఏ అరణ్యానికో పోవాలనిపిస్తుంది. అక్కడేగొడవా వుండకుండా నిర్మలంగా రాసుకోవచ్చు, కాని అదీలాభంలేదు. ఈ సిగరెట్లు, ఈ కాఫీ టీలు, ఈ సినీమాలు, ఈ క్లబ్బులు, ఇవన్నీ లేకపోతే క్షణం గడవదుగా. తలుపు తీయకతప్పిందిగాదు.

'పట్టపగలింట్లో యీదీపమేవిటీ? అయ్యో! బావుంది.'

'నీకు తెలీదు. వెళ్ళిపన్చుసుకో, నే రాసుకోవాలి''

కదలదు. దీపం ఆర్పేసింది. తలుపులన్నీ బార్లాతీసింది.

''రండి భోజనానికి,''

చెయ్యపట్టుకు లాక్కెడుతుంటే యేం చెయ్యాలి? హారిభగవంతుడా! అయిదుపంక్తులన్నా రాయలేదు. కలంకాయితం చేతపట్టేసరికి యేదో తాపత్రయం. అందరికీనా, నాకేనా? భోజనమయ్యాక కూర్చుని రాసుకోవాలనుకున్నాను. కాని అదీసాగలేదు. భోజనమయ్యాక నిద్ర ఆవహించింది. మామ్మూలుగా రెండుగంటలకి లేచేసరికి మూర్తి తయ్యారయ్యాడు. నాతో వాడికి రాచకార్యమేమీ వుండదు, వుబుసుపోని బాతాఖాని. 'నాకుపనుంది, ప్రస్తుతం దయచెయ్యి' అని యెట్లాఅనగలను. ప్రత్యేక సంచికకు కథరాయాలని యే ముహూర్తాన ప్రారంభించానోగాని, ఎప్పుడు కలం కాయితం తీసినా, బజారుకెళ్ళాలనో, చాకలాణ్ణి పిల్చుకురావలెననో యింట్లోసొద. ఇంక మూడురోజులుంది, యీలోగా కథరాసి పంపించాలి.

ఓగంటమాట్లాడి వాణ్ణిపంపించేసాను. ఆ వెంటనే పురమాయింపు.

'ఓసారి డాక్టరుగారింటికి వెళ్ళాలండోయ్!'

ఏడిసినట్టుంది.

'చంటిదానికి ప్రొద్దుటినించీ వొళ్ళు వెచ్చగా వుంద. పాలుతాగటంలేదు. ఇవ్వాళసలు విరోచనం కాలేదు. ఇలా చెప్పండి, జ్ఞాపకముందా?'

తప్పించుకోటానికి దారిగానక వుత్తరియ్యం పైనవేసుకు బయటపడ్డాను. దారిపొడుగునా ఒకటే ఆలోచన. రచనగురించే. యీఆలోచనల్లో డాక్టరుగారింటికి పోవటానికిబదులు క్లబ్బుకు పోయాను. అక్కడ్నించి బయటపడేసరికి రాత్రి యేడయింది. ఇంటికెళ్ళేసరికి మందుకోసం యెదురుచూస్తోంది.

'డాక్టరుగారు దొరకలా, మళ్ళా వుదయం వెళ్ళాలి. చిట్టికి యెలావుంది?'

నావంక కోపంగాచూస్తోంది. అబద్ధమాడానని తెలుసుకుందా? ఏంచెయ్యను, తప్పనిసరిగా

అబద్ధమాడాల్సొచ్చింది. ఈ సంసారప్రపంచంలో పడ్డవాడికి అనేక తాపత్రయాలు, అనేక బాధలు, నేను మొదటే గోలపెట్టాను. మావాళ్ళు వింటేగా, గభీమని తోసేశారు. ఆర్థికసమస్య యెలావున్నా యితర సమస్యలు యెక్కువయ్యాయ్. రాత్రి పెందలాడే గూడుచేరుకోపోతే అశ్రుబాణ ప్రయోగం. చెప్పినపని క్షణాలమీద చెయ్యకపోతే యేదోవంకని సనుగుళ్ళు. నేనింకా అదృష్టవంతుణ్ణే అనుకుంటూ. నేను వినినదానికంటె, కనినదానికంటె, చదివిన దానికంటె యెన్నోరెట్లు నయం. వద్దన్నపనే చెయ్యటం,చీటికిమాటికి పోట్లాడటం, ఈవగయిరా యింత వరకు సంభవించలేదు. ముందుముందేమైనా చవి చూస్తానేమో ?

భోజనం అయినవెంటనే నిశ్చలంగా కూర్చుని రాస్తున్నాను. నాబుర్రలో కథకు సంబంధించిన హంశాలుతప్ప రొండోవిషయం మెదలటంలేదు. కలం మహాచురుగ్గా పరుగెడుతోంది. మృదుమధురమైన శైలి నాకు తెలీకుండానే దొర్లిపోతోంది. వోగంటవరకూ వంచినతల పైకెత్తలేదు. ఈలోగా వోయిరవైసార్లయినా పలకరించి యేమో చెప్పబోయింది, నేను వినిపించుకుంటేగా. బుద్ధదేవుడిలా అలాగేకూర్చుని నాప్రపంచంలో లీనమైపొయ్యాను. రచన సగంపూర్తయింది. సిగరెట్టు అంటిస్తేనేగాని కలంసాగేవిధానం కన్పించలేదు. ఇంతలో వచ్చింది. 'చిట్టి నిద్రపొయ్యిందా ?' ఊరికేవుండలేక ప్రశ్నించా. మాట్లాడలేదు. 'కోపమా ?' గెడ్డం పట్టుకున్నాను. గత్యంతరం కన్పించక కళ్ళమ్మట నీళ్ళు గిర్రునతిరిగినై. నాక్కాదని మనవిచేస్తున్నాను.

'ఇదుగో చూడు, శెకండుఫారం చదివావు కదా, పట్టినే యాడవకూడదని తెలీదూ ? ఇంతకీ నేనేంచేసానని ? యేదోరాసుకుంటూ పిలిస్తే పలకలేదు, అంతేను. నేను పిల్చినప్పుడు నువ్వు అనేక సార్లు పలకలేదు. నేను యేడ్చినట్టు నీకు జ్ఞాపకమా?'

అట్లాంటిసమయాల్లో వోదార్చి ప్రసన్నత కలగజేసే కిటుకు నాకుతెల్సు. క్షణంలో అంత రోజులులెక్కపెడుతూ నిరీక్షించాను. చివరకి ఆ కరగంటముందు సంగతులు మర్చిపొయ్యేట్టు చేసాను.

సిగరెట్టు ఒక్కసారి గట్టిగాపీల్చి మళ్ళా కార్యక్రమంలో ప్రవేశించాను. కథరాయటానికి యెంత అవస్తపడుతున్నాననీ, ఇవన్నీ వాళ్ళకి (సంపాదకులు) ఎట్లాతెలుస్తై ? ఓఘట్టాన్ని రాస్తూరాస్తూ కలం ఆగిపోయింది, యేమిరాయాలో బోధపడలేదు. బీరువాలోంచి శాస్త్రిగారి రచనతీసాను. నావూహాకందని విషయాల్ని అందులోంచి యేరి కాపీచేసాను. ఎవరు చూడొచ్చారు ? ఆ భావాలు నావికావని యెవరయినా అనగలరా ?

ఎట్లాగయితేనేం రచన పూర్తయింది. అర్థరాత్రము మీరుతోంది. అర్థ ఆవలింతలువస్తున్నై. కవరులో ఆరాసినకాయితాల్ని వుంచి అంటించి బిళ్ళలుఅంటించి దాంతోపాటు పోస్టుచెయ్యాలిసిన మరిరెండుపుత్తరాల్తోపాటు ఆకవరుకూడ జాగ్రత్తగా పుస్తకంలోపెట్టి పరున్నాను. మధురమయిన తలంపులతో నిద్రపోయాను.

నా ఆనందం యేమని తెల్పను ! నారచన ప్రచురించబడింది. మిత్రులంతా యెంతగా అభినందించారని 'నువ్వేనా యిదిరాసింది ?' నేనే. నేను కాకపోతే నాపేరెందుకుంటుంది ? ఆ పత్రిక చూపిస్తూ మాఆవిడవద్ద నాప్రజ్ఞను యెంతగట్టిగా కోసాను. ఆవ్వాళ బుక్‌స్టాల్లో పత్రికలన్నీ నేనే ఖరీదుచేసాను.

'ఏఁవండోయ్ ! లేవాలి యెనిమిదయింది.'

కళ్ళునులుముకుంటూ లేచాను. కిటికీలోంచి యెండ మంచంమీదికి ఫోకస్ అవుతోంది. ఆశ్చర్యం. కథ ప్రచురించబడ్డట్టు కలగన్నాను. నాకా స్వప్నం తెల్లవారుజామున వచ్చింది. గనుక ఆవిషయాలన్నీ జరిగితీరుతై. అక్షరాలా జరుగుతవి. మొహంకడిగి స్నానంచేసేసాను. కాఫీయిస్తూ పని తగిలించింది.

'డాక్టరుగారింటికి వెళ్ళిరండి ! మళ్ళా ఆయన యెక్కడికయినా వెళ్తారేమో.'

పుస్తకంలోవుంచిన వుత్తరాలుతీసి ఆమెకిస్తూ-పనిమనిషి రాగానే యివి పెట్లోవేయించు.'

మందుసీసాతీసుకు నేను బయటికి వెళ్లిపోయాను. ఆరోజునుంచీ సంచిక వెలువడే తేదీకోసం

లేదీవచ్చింది. హిగ్గిన్‌బాథమ్సు బుక్‌స్టాల్‌కు వెళ్ళి అర్థరూపాయి పెట్టి సంచిక కొన్నాను. విప్పకండా యెకాయెకీ యింటికివచ్చేసాను. ఇంటావిడ పిలుపు కూడ విన్పించుకోకండా గదిలోనికివెళ్ళి తలుపు వేసుకున్నాను. కుర్చీలోకూర్చుని తాపీగా సిగరెట్ కాల్చుకుంటూ పత్రికవిప్పాను. ఒక్కొక్క పేజీ తిరగవేశాను. పత్రిక వెనుకవైపుఅట్టకూడా తిరగ వేసాను. అన్యాయం ! అక్రమం !! అమానుషం.!!! నాకథలేదు. బుర్రవేడెక్కింది, శూన్యమైపోయిందీ ప్రపంచం. ఎడిటర్ని నమిలిమింగేదామన్నంత కోపం కల్గింది. ఆవేడిలో ఆపత్రికని కిటికీలోంచి రోడ్డు మీదికి విసిరేశాను. వెంటనే కలం కాయితం తీసాను. ఘాటుగా వుత్తరంరాస్తూ వెంటనే నా కథ తిరిగిపంపించాల్సిందిగా రాశాను. అవ్వాళ యెవరితో మాట్లాడలేదు. మూడోనాటికల్లా జవాబు టక్కునవచ్చింది.

'మహాశయా ! తమరు పంపించిన కథ యెచ్చట చిక్కుపడిందోగాని మాకు చేరలేదని వ్రాయటానికి చింతిస్తున్నాం'...

డామిట్ ! అందకపోవటమేమిటి ? యిందులో యేదో మోసంజరిగింది. 'కమలా!' గది ప్రతిధ్వనించింది. నిమిషంలో వచ్చింది.

'ఆరోజున వుత్తరాలు పోష్టుచేయించావా ?'

'ఆ!' తలవూపింది. నావద్ద అబద్ధమాడదు. ఇదంతా యెడిటరుపనే, బుట్టదాఖలాచేసి యిలా రాశాడు. ఏదోఆలోచిస్తూ అలా బొమ్మలాకూర్చుండిపోయాను. నావిచారాన్ని గమనించి దగ్గరకు వచ్చింది.

'ఆ కథ...పోస్టుచేయించలేదు. చదువుదామని వుంచీసాను. తర్వాత మర్చిపోయాను. కోప్పడకండేం.

వచ్చి నాభుజంపయిన చేతులువేసి క్రాపు సర్దుతోంది. యేమన్న ?


## సుధాచంద్రిక

అన్ని శగలను ఒక్కరోజులో పోగొట్టును. శగ, మూత్రనాళమందలి మంట, చురుకు తగ్గించును. గనేరియా క్రిములను ఎంతకాలము నుండియున్నను సంహారించి వ్యాధిని మొదలంట నివారించును.

## చంద్ర

స్త్రీల ఋతుశూల, ఋతుబద్ధము, ఎరుపు, తెలుపు కుసుమలు, రజోదోషములను పోగొట్టి, ఆరోగ్యజీవనము నిచ్చును.

చంద్ర :—గర్భాశయరోగ నివారిణి.
అన్నిచోట్ల దొరకును.

## క్షీరసముద్రం ఫార్మసీ,

రాజమండ్రి.



## ఈశ్వర్స్

### రత్నపురుష లేహ్యం

శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

## గనోక్వెల్

అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకు లోబడనికేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట, రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.

## కుముద

స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు, అకాలబహిష్టు, ఋతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి, తగ్గించును. ఋతురక్తమును జారీచేయును. గర్భపాతమును కాకుండచేయును.

అన్ని గొప్ప మందులషాపులయందును దొరకును

## ఈశ్వర ఫార్మసీ,

మద్రాసు.